RNI-TELTEL/2017/72695

10 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :187

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## తెలంగాణ ఎన్నికల పోరు కోసం..

# కాంగ్రెస్‌లో 8 కమిటీలు

అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్‌పార్టీ

ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా రాజనర్సింహ

మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా శ్రీధర్‌బాబు

చార్జ్‌షీట్ కమిటీ చైర్మన్‌గా సంపత్ కుమార్

ట్రైనింగ్ కమిటీకి పొన్నం.. పబ్లిసిటీ కమిటీకి చైర్మన్లుగా షబ్బీర్


వివరాలు 2లో..




హైదరాబాద్(శుభ తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ఎనిమిది కమిటీలను ఏర్పాటు చేసింది. ఈసారి గెలిచి అధికారాన్ని దక్కించుకోవాలన్న పట్టుదలతో ఉంది. ఇప్పటికే సభలు, సమావేశాలతో జనంలోకి వెళ్తున్నది. ఇదే క్రమంలో శనివారం ఒకేసారి 8 కమిటీలను నియమిస్తూ ఏఐసీసీ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల నిర్వహణ కమిటీ, మేనిఫెస్టో కమిటీ, ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ, పబ్లిసిటీ కమిటీ, చార్జ్‌షీట్ కమిటీ, కమ్యూనికేషన్స్ కమిటీ, ట్రైనింగ్ కమిటీ, స్ట్రాటజీ కమిటీలనపు నియమించారు.

**చార్జ్‌షీట్ కమిటీ:**

అధికార పార్టీ వైఫల్యాలను జనాల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ చార్జ్?షీట్లను వేస్తున్నది. వాస్తవానికి గతంలోనే వివిధ శాఖల వైఫల్యాలపై నాలుగైదు చార్జిషీట్లను రిలీజ్ చేసింది. తాజాగా ప్రజాకోర్టుల్లో భాగంగా ఒక్కో ఎమ్మెల్యేపై ఆయా నియోజకవర్గాల్లో చార్జిషీట్లను రిలీజ్ చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తున్నది. ఈ కమిటీకి చైర్మన్‌గా ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ వ్యవహరించనున్నారు. వైస్ చైర్మన్‌గా రాములు నాయక్ ఉంటారు. సిరిసిల్ల రాజయ్య, కోదండ రెడ్డి, బెల్లయ్య




# జీ 20 పంతం..

# ఉగ్రవాదం అంతం!

టెర్రరిజం ఏ రూపంలో ఉన్నా ఖండిస్తాం

ఆర్థిక, వస్తుపరమైన, రాజకీయ సహకారం లేకుండా చేస్తాం

మతవిద్వేషంపై రాజీ లేని పోరు

మతస్వేచ్ఛ, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, సంఘాల హక్కులు కీలకమైనవి

దేశాల పరిస్థితులను బట్టి శిలాజ ఇంధనాల వాడకం తగ్గింపు

అవినీతిపై అంతర్జాతీయ పోరు

'న్యూఢిల్లీ లీడర్స్ డిక్లరేషన్' పేరుతో జీ 20 ఉమ్మడి ప్రకటన

చరిత్రాత్మకం అంటూ మోదీ హర్షం

ఉక్రెయిన్ సమస్యపై భిన్నాభిప్రాయాలు

మార్పులు చేర్పుల తర్వాతే డిక్లరేషన్‌కు ఆమోదం

ఉక్రెయిన్ వార్‌తో విశ్వాసం పోయింది

తిరిగి సాధించేందుకు కృషి చేద్దాం

జీ20 సదస్సులో మోదీ ప్రసంగం

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని ఖండించాల్సిందేనని జీ 20 కూటమి స్పష్టం చేసింది. ఈ మేరకు ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం, ఆర్థిక, రాజకీయ, వస్తుపరమైన సహాయం లభించకుండా అంతర్జాతీయంగా వివిధ దేశాల మధ్య సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చింది. మతపరంగా వ్యక్తులకు, చిహ్నాలకు, మతగ్రంథాలకు వ్యతిరేకంగా ఏ రకమైన విద్వేషాన్ని అయినా జీ 20 ఖండిస్తుందని ప్రకటించింది. మతపరమైన స్వేచ్ఛ, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, శాంతియుతంగా సమావేశం కావటం, సంఘాలు పెట్టుకునే హక్కు ఎంతో కీలకమైనవని, వాటిని బలోపేతం చేయటానికి కృషి చేస్తామని తెలిపింది. ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యకు అత్యంత ప్రాధాన్యమిస్తామని, అందరికీ విద్య లభించటానికి చర్యలు తీసుకుంటామని పేర్కొంది. శిలాజ ఇంధనాలు, బొగ్గు వాడకాన్ని తగ్గించాలని చెబుతూనే ఆయా దేశాల ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలని తెలియజేసింది. ఈ మేరకు ఢిల్లీలో జరుగుతున్న జీ 20 శిఖరాగ్ర సమావేశాల్లో శనివారం 'న్యూఢిల్లీ లీడర్స్ డిక్లరేషన్' పేరుతో ఒక ఉమ్మడి ప్రకటనను ఏకాభిప్రాయంతో ఆమోదించారు. ఉక్రెయిన్ సంక్షోభంపై జీ 20 సభ్యదేశాల మధ్య భిన్నాభిప్రాయాలు నెలకొన్న నేపథ్యంలో, ఈసారి ఉమ్మడి ప్రకటన ఉండకపోవచ్చన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే, ఉక్రెయిన్ సంక్షోభం తాలూకు పేరాను మార్చిన తర్వాత డిక్లరేషన్ ఆమోదం పొందింది. దీనిని భారత్ జీ 20 సారథ్యానికి దక్కిన విజయంగా ప్రధాని మోదీ అభివర్ణించారు.

**న్యూఢిల్లీ లీడర్స్ డిక్లరేషన్‌లోని ముఖ్యాంశాలు..**

'అంతర్జాతీయ శాంతికి, భద్రతకు అత్యంత తీవ్రమైన ముప్పుగా పరిణమించిన అంశాల్లో ఉగ్రవాదం ఒకటి. జాతివిద్వేషం, వర్గం, అసహనం.. ఇలా ఏ రూపంలో,

వివరాలు 2లో..

## బీసీలకు లక్ష సాయం లిస్టులు.. ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ఎందుకియ్యట్లే



హైదరాబాద్(శుభ తెలంగాణ): బీసీ కులవృత్తిదారులకు రూ. లక్ష ఆర్థిక సహాయం స్కీమ్ అమలులో బీఆర్ఎస్ సర్కార్ నిబంధనలకు తూట్లు పొడుస్తోందని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఫైర్ అయ్యారు. సర్పంచుల నుంచి మొదలు ప్రతిపక్ష ఎమ్మెల్యేల వరకు ఏ ఒక్కరికీ బీసీ లక్ష సాయం జాబి తాను ఇవ్వడంలేదన్నారు. అధికార

వివరాలు 2లో..

# మొరాకోలో మృత్యుఘోష

వెయ్యి మందికి పైగా మృతి.. 1500 మందికి గాయాలు

భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.8గా నమోదు

మరకేశ్, అల్ హౌస్ నగరాల్లో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం

పొరుగు దేశాలు అల్జీరియా, పోర్చుగల్‌లోనూ ప్రభావం

సాయానికి ముందుకొచ్చిన భారత్ సహా పలు దేశాలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఆఫ్రికా దేశమైన మొరాకోలో శుక్రవారం రాత్రి భారీ భూకంపం సంభవించింది. దేశంలోని మూడొంతుల ప్రాంతం భూకంప ప్రభావానికి గురైంది. ప్రముఖ పర్యాటక, చారిత్రక నగరం మరకేశ్‌తో పాటు పలు నగరాల్లో పెద్ద సంఖ్యలో భవనాలు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద చిక్కుకొని 1,037 మంది చనిపోయారు. 1,500 మందికి పైగా గాయపడ్డారు. వీరిలో చాలా మంది పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే ప్రమాదం ఉంది. భవనాలు

వివరాలు 2లో..



## వాస్తవాలను కప్పిపుచ్చుతున్న కేంద్రం

ఢిల్లీలో మురికివాడల తొలగింపుపై రాహుల్ గాంధీ విమర్శ

హైదరాబాద్(శుభ తెలంగాణ): భారత్‌కు వచ్చిన జీ20 దేశాల ప్రతినిధులకు దేశంలో వాస్తవ పరిస్థితులు కనిపించకుండా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. "గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మన పేద ప్రజలు, మూగజీవులు వారికి కనపడకుండా దాస్తోంది..

వివరాలు 2లో..

## ఒకేరోజు 1,603

# దరఖాస్తులు

బీజేపీ ఆశావహుల నుంచి భారీగా దాఖలవుతున్న అప్లికేషన్లు

దుబ్బాక నుంచి ఎమ్మెల్యే రఘునందన్, షాద్‌నగర్ సీటు కోసం జితేందర్‌రెడ్డి కుమారుడు దరఖాస్తు

నేడు ముగియనున్న స్వీకరణ గడువు

వివరాలు 2లో..




హైదరాబాద్(శుభ తెలంగాణ): బీజేపీ ఆశావహుల నుంచి వెల్లువలా దరఖాస్తుల సమర్పణ కొనసాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి శనివారం ఒక్కరోజే 1,603 మంది దరఖాస్తులు సమర్పించారు. దీంతో గత ఆరు రోజుల్లో మొత్తం అందిన అప్లికేషన్ల సంఖ్య 3,223కు చేరుకుంది. దరఖాస్తుల స్వీకరణకు ఆదివారం చివరి రోజు కావడంతో భారీ సంఖ్యలోనే దరఖాస్తులు వస్తాయని పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. శనివారం దరఖాస్తులిచ్చిన వారిలో దుబ్బాక నుంచి ఎమ్మెల్యే ఎం.రఘునందన్‌రావు

## ఏసీబీ కోర్టులో చంద్రబాబు



హైదరాబాద్(శుభ తెలంగాణ): స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అరెస్టయిన ప్రధాన నిందితుడు, టీడీపీ అధినేత చంద్రబాబుని విజయవాడ ఏసీబీ కోర్టులో సీఐడీ హాజరుపర్చింది.. రిమాండ్ రిపోర్టును కోర్టుకు సీఐడీ సమర్పించింది. కోర్టులో వాదనలు ప్రారంభం అయ్యాయి. సీఐడీ తరపున ఏఏజీ సుధాకర్‌రెడ్డి, చంద్రబాబు తరపున లాయర్ లూథ్రా వాదనలు వినిపిస్తున్నారు. ఇరుపక్షాల మధ్య వాడీవేడీగా వాదనలు సాగుతున్నాయి. బాబును ముద్దాయిగా

వివరాలు 2లో..

# బీఆర్ఎస్, బీజేపీ ఆటలిక సాగవు

కుట్రలెన్ని చేసినా తుక్కుగూడలో కాంగ్రెస్ సభ అడ్డుకోలేరు

కేసీఆర్ సర్కారు పతనం ఖాయమైనందుకే కుయుక్తులు

రజాకార్లను మించిన కేసీఆర్ దోపిడీ: పీసీసీ చీఫ్ రేవంత్

కాంగ్రెస్ జిల్లా, మండల, బ్లాక్ అధ్యక్షులకు శిక్షణ



హైదరాబాద్(శుభ తెలంగాణ): రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ ఆటలు ఇక సాగబోవని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజలు ఆ రెండు పార్టీలను గద్దె దించి కాంగ్రెసకు అధికారం కట్టబెట్టబోతున్నారని తెలిపారు. ఈ నెల 17న రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో నిర్వహించే విజయభేరి సభ స్థలాన్ని శనివారం పరిశీలించిన సందర్భంగా,

వివరాలు 2లో..

# తెలంగాణ ఎన్నికల పోరు కోసం..

# కాంగ్రెస్‌లో 8 కమిటీలు

- మొదటి పేజి తరువాయి

నాయక్ సహా మరో 12 మందిని సభ్యులుగా ఏఐసీసీ నియమించింది. ఈ కమిటీలో ఎక్స్ అఫీషియో మెంబర్లుగా పార్టీ అధికార ప్రతినిధులు, పీసీసీ నేతలు ఉంటారు.

**ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ:**
జాతీయ నాయకత్వం చేపట్టాల్సిన కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేసే బాధ్యత ఈ కమిటీదే. ఇంతకుముందు ఈ కమిటీకి చైర్మన్‌గా ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఉండేవారు. ఆయన పార్టీ మారడంతో తాజాగా బలరాం నాయక్‌ను ఈ కమిటీకి చైర్మన్‌గా నియమించారు. పద్మావతి రెడ్డి సహా 9 మంది సభ్యులుగా ఉంటారు.

**పబ్లిసిటీ కమిటీ:**
కాంగ్రెస్ చేపట్టే కార్యక్రమాలు, తీసుకునే నిర్ణయాలు ప్రజల్లోకి వెళ్లేలా ప్రచారం కల్పించే పనిని ఈ కమిటీ చూసుకుంటుంది. సభలు, సమావేశాలు, పార్టీ పథకాలపై మీడియా, సోషల్ మీడియా లేదా నేరుగానైనా పబ్లిసిటీ చేయాల్సి ఉంటుంది. ఈ కమిటీకి షబ్బీర్ అలీని చైర్మన్‌గా నియమించారు. వైస్ చైర్మన్‌గా ఈ. అనిల్ కుమార్‌ను నియమించారు. గడ్డం వినోద్, సురేశ్ షెట్కార్, కుమార్ రావు, సంగిశెట్టి జగదీశ్ సహా పది మంది సభ్యులుగా ఉంటారు.

**కమ్యూనికేషన్స్ కమిటీ:**
పార్టీ నేతలతో కమ్యూనికేషన్ కోసం ఏర్పాటు చేసిన కమిటీ ఇది. పార్టీ చేపట్టే కార్యక్రమాలకు సంబంధించి నేతలు, కార్యకర్తలకు ఇన్ఫర్మేషన్‌ను షేర్ చేసుకునే బాధ్యత ఈ కమిటీదే. కమిటీకి జెట్టి కుసుమ కుమార్‌ను చైర్మన్‌గా, మదన్ మోహన్‌రావును వైస్ చైర్మన్‌గా నియమించారు. ఇంకో ఏడుగురిని సభ్యులుగా అపాయింట్ చేశారు.

**ట్రైనింగ్ కమిటీ:**
పార్టీ మండలాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, కార్యకర్తలు సహా అందరికీ వివిధ విభాగాలు, అంశాలపై శిక్షణనిచ్చేందుకు ఈ కమిటీ పనిచేస్తుంది. బూత్? లెవెల్?లో ఓటర్? లిస్టుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎన్నికల ప్రచార తీరు తదితర అంశాలపై శిక్షణను ఇస్తుంది. ఈ కమిటీకి చైర్మన్?గా పొన్నం ప్రభాకర్?ను ఏఐసీసీ నియమించింది. కన్వీనర్?గా పవన్? మల్లాదికి బాధ్యతలు అప్పగించింది. జి. నిరంజన్?, కోటా నీలిమ సహా 15 మందిని సభ్యులుగా అపాయింట్? చేసింది.

**స్ట్రాటజీ కమిటీ:**
ప్రత్యర్థి పార్టీలను దీటుగా ఎదుర్కొనేలా వ్యూహాలను రెడీ చేసేందుకు ఈ కమిటీ పనిచేస్తుంది. దీనికి చైర్మన్?గా ప్రేమ్‌సాగర్‌రావు వ్యవహరిస్తారు. 12 మందిని సభ్యులుగా ఏఐసీసీ నియమించింది.

**మేనిఫెస్టో కమిటీ:**
ప్రజలను ఆకర్షించే పథకాల రూపకల్పన, వాటి కూర్పు సహా వాటిని జనాల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కమిటీని ఏర్పాటు చేశారు. దీనికి ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్? బాబును చైర్మన్?గా వ్యవహరిస్తారు. వైస్? చైర్మన్?గా గడ్డం ప్రసాద్?కు బాధ్యతలు అప్పగించారు. దామోదర రాజనర్సింహ, పొన్నాల లక్ష్మయ్య, బలరాం నాయక్?, చిన్నారెడ్డి, రాంరెడ్డి దామోదర్?రెడ్డి, సంభాని చంద్రశేఖర్? సహా 22 మందిని సభ్యులుగా నియమించారు. ఈ కమిటీలో ఎక్స్? అఫీషియో మెంబర్లుగా పీసీసీ చీఫ్?, సీఎల్పీ నేత, మండలిలో ప్రతిపక్ష నేత, పార్టీ రాష్ట్ర విభాగాల అధ్యక్షులు, ఐఎన్?టీయూసీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ విభాగాల చైర్?పర్సన్లు ఉంటారు.

**ఎన్నికల నిర్వహణ కమిటీ:**
ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన అన్ని కమిటీల్లో ఈ కమిటీనే కీలకంగా వ్యవహరించనుంది. ప్రచారం, మేనిఫెస్టో దగ్గర్నుంచి ఎన్నికల సరళి వరకు ఈ కమిటీనే చూసుకోనుంది. ఈ కమిటీకి చైర్మన్?గా మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహను ఏఐసీసీ నియమించింది. వంశీచంద్? రెడ్డి, కొప్రమయ్య, జ్ఞానేశ్వర్? ముదిరాజ్, నమిళ్ల శ్రీనివాస్?, జగన్?లాల్? నాయక్?, సుప్రభాత్? రావు, భరత్? చవాన్?, ఫక్రుద్దీన్?సభ్యులుగా ఉంటారు.

# జీ 20 పంతం.. ఉగ్రవాదం అంతం!

- మొదటి పేజి తరువాయి

ఏ పేరుతో ఉన్నా ఉగ్రవాదాన్ని ఖండిస్తున్నాం. అన్ని మతాలు శాంతికి కట్టుబడి ఉంటాయన్న వాస్తవాన్ని గుర్తిస్తూనే మతం పేరుతో, మత విశ్వాసాల పేరుతో ఉన్న ఉగ్రవాదాన్నీ ఖండిస్తున్నాం. అంతర్జాతీయ చట్టాల ఆధారంగా ఒక సమగ్రమైన వ్యూహంతో ఉగ్రవాదంపై గట్టి చర్యలు చేపట్టాలి. ఉగ్రవాదానికి ఆర్థిక, వస్తుపరమైన, రాజకీయ మద్దతు లేకుండా చూడాలి. ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం ఇవ్వరాదు.మతపరంగా వ్యక్తులకు, చిహ్నాలకు, మత గ్రంథాలకు వ్యతిరేకంగా ఏ రకమైన విద్వేషాన్ని అయినా జీ 20 వ్యతిరేకిస్తుంది. మతపరమైన స్వేచ్ఛ, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, శాంతియుతంగా సమావేశం కావటం, సంఘాలు పెట్టుకునే హక్కు పరస్పరం ఆధారపడిన అంశాలేకాకుండా, అవి పరస్పరం బలోపేతం చేసుకుంటాయి. మతం లేదా విశ్వాసాల ఆధారంగా ఉండే విద్వేషాన్ని, అసహనాన్ని ఎదుర్కోవటంలో ఈ హక్కులు కీలకమైన పాత్ర పోషిస్తాయి. అవినీతిపై జీ 20 రాజీలేని వైఖరిని చూపుతుంది. దీనికోసం మూడు సూత్రాలను ఆమోదిస్తోంది. 1. అవినీతిపై పోరాటంలో భాగంగా దర్యాప్తు సంస్థల మధ్య అంతర్జాతీయ సహకారాన్ని, సమాచార మార్పిడిని బలోపేతం చేయాలి. 2. అక్రమాస్తుల స్వాధీన ప్రక్రియలను పటిష్ఠపరచాలి. 3. అవినీతిని నిరోధించే బాధ్యతల్లో ఉన్న ప్రభుత్వ సంస్థల, అధికారుల సామర్థ్యాన్ని, అంకితభావాన్ని పెంపొందించాలి. నేరస్థులు పోగు చేసుకున్న సంపదను స్వాధీనం చేసుకొని, సంబంధిత బాధితులకు, దేశాలకు ఆ సంపదను అప్పగించటానికి జరిగే ప్రయత్నాలకు జీ 20 మద్దతిస్తుంది. వాతావరణ మార్పుల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా మహిళలపై ఎక్కువగా పడుతున్న నేపథ్యంలో, లింగసమానత్వం కేంద్రంగా వాతావరణ మార్పులపై జీ 20 కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు పర్యావరణ అంశాలపై జరిగే చర్చల్లో, కార్యాచరణలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే చర్యలకు జీ 20 దేశాలు మద్దతిస్తాయి. మహిళా సాధికారత కోసం జీ 20 ఒక కొత్త కమిటీని ఏర్పాటు చేసింది.

శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించటానికి, పునరుత్పాదక ఇంధనాల వాడకాన్ని పెంచటానికి చర్యలు చేపడుతాం. వివిధ దేశాల్లోని పరిస్థితులకు అనుగుణంగా బొగ్గు వాడకాన్ని తగ్గించటం, శుద్ధ ఇంధనాల ఉత్పత్తిని పెంచటం, తక్కువ ఉద్గారాలను వెలువరించే ఇంధనాలను ప్రోత్సహించటం అవసరం. ఈ మేరకు అవసరమైన టెక్నాలజీలను, విధానాలను అభివృద్ధిపరచాలి. కరోనా అనంతరం దేశాల మధ్య నెలకొన్న అసమానతలను రూపుమాపటానికి సుస్థిర, సమ్మిళిత అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లాలి. వాతావరణ, శుద్ధఇంధన లక్ష్యాలను చేరుకోవటానికి దేశాలకు భారీ ఎత్తున ఆర్థిక సహకారం అందించాల్సిన అవసరం ఉంది. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ)కు, దానిలాంటి ప్రాంతీయ బోర్డులకు అవసరమైన వనరులను ఎప్పటికప్పుడు పెంచాలి. దీనికి జీ 20 కట్టుబడి ఉంది. ఇతరులు కూడా మద్దతిస్తారని ఆశిస్తున్నాం. అక్రమాస్తుల స్వాధీనానికి అంతర్జాతీయ నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేలా ఎఫ్ఏటీఎఫ్ చేస్తున్న కసరత్తును, ముఖ్యంగా, తన నిబంధనలను సవరించటాన్ని స్వాగతిస్తున్నాం. ఉగ్రవాదులకు నిధుల సరఫరా, మనీ లాండరింగ్, ఆర్థిక సంక్షోభాలకు దారితీసే పరిస్థితులను నివారించటానికి, ఎఫ్ఏటీఎఫ్ నిబంధనలకు అనుగుణంగా వివిధ దేశాలు సమర్థవంతమైన నియంత్రణ వ్యవస్థలను నెలకొల్పాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు, తమ నిబంధనలు అంతర్జాతీయంగా అమలయ్యేలా ఎఫ్ఏటీఎఫ్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతిస్తున్నాం. లావాదేవీలకు సంబంధించి కొత్తగా వస్తున్న టెక్నాలజీలు, ఆవిష్కరణలతో కలిగే ప్రమాదాలపై ఎఫ్ఏటీఎఫ్ కృషిని స్వాగతిస్తున్నాం.సంక్షోభ పరిస్థితుల మధ్య జీవిస్తున్న వారితోపాటు అందరికీ ఉన్నతస్థాయి విద్య, నైపుణ్యాలను అందించటానికి జీ 20 కట్టుబడి ఉంది. డిజిటల్ అంతరాలను తొలగించటానికి కూడా జీ 20 కృషి చేస్తుంది' అని 'న్యూఢిల్లీ లీడర్స్ డిక్లరేషన్' ప్రకటించింది.

**మా కృషి, మీ సహకారం వల్లే: మోదీ**

ఉక్రెయిన్ సంక్షోభంపై భిన్నాభిప్రాయాలు నెలకొన్న తరుణంలో, న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆమోదం పొందటం భారత్ జీ 20 సారథ్యానికి దక్కిన విజయంగా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఉమ్మడి ప్రకటనపై ఏకాభిప్రాయం సాధ్యమైందని తెలియగానే, జీ 20 దేశాల అధినేతలను ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ, 'మిత్రులారా! మా బృందాల కఠోరశ్రమ, మీ సహకారం వల్ల న్యూఢిల్లీ జీ 20 నేతల డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం సాధ్యమైంది" అని పేర్కొన్నారు.

**ఉక్రెయిన్‌పై చివరి దాకా ఉత్కంఠ**

జీ 20 ఉమ్మడి ప్రకటనలో ఉక్రెయిన్-రష్యా సంక్షోభం వివాదాస్పద అంశంగా నిలిచింది. రష్యా ఆక్రమణను ఖండించాలని యురోపియన్ దేశాలు కోరుకుంటూ ఉండగా, రష్యా, చైనా మాత్రం అందుకు ససేమిరా అంటున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి వరకూ ఉమ్మడి ప్రకటనపై సభ్యదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో, ఉక్రెయిన్ సంక్షోభానికి సంబంధించిన పేరాలో పదాలను మార్చి, ఆ ముసాయిదాను తిరిగి అన్ని దేశాల ప్రతినిధులకు భారత్ అ?ధికారులు అందజేశారు. 'యుద్ధాల కాలం కాదిది. అన్ని దేశాలూ అంతర్జాతీయ చట్టాలకు, నిబంధనలకు, భౌగోళిక సమగ్రతకు, సార్వభౌమత్వానికి కట్టుబడి ఉండాలి. ఉక్రెయిన్‌లో పూర్తిస్థాయిలో శాంతి నెలకొనటానికి కృషి చేయాలి. ఏ దేశమూ అణ్వాయుధాలను ఉపయోగించరాదు' అని ఆ పేరాను మార్చారు. దీంతో ఏకాభిప్రాయం కుదిరి ఉమ్మడి ప్రకటన సాధ్యమైంది.

# బీఆర్ఎస్, బీజేపీ ఆటలిక సాగవు

- మొదటి పేజి తరువాయి

టీపీసీసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, బ్లాక్ అధ్యక్షులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలోనూ రేవంత్ మాట్లాడారు. సోనియాగాంధీ సభ కోసం మొదట పరేడ్ గ్రౌండ్‌ను డిఫెన్స్ అధికారులను అడిగామని తెలిపారు. కానీ, బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర చేసి పరేడ్ గ్రౌండ్‌ను కాంగ్రెసకు ఇవ్వకుండా చేశాయని ఆరోపించారు. గచ్చిబౌలి స్టేడియాన్ని అడిగితే రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఇవ్వలేదని, తుక్కుగూడలోని ఖాళీ స్థలంలో నిర్వహించాలనుకుంటే.. అందుఉ దేవాదాయ భూములు ఉన్నాయని అనుమతి నిరాకరించారని తెలిపారు. కాంగ్రెస్ సభ జరిగితే బీఆర్ఎస్ పతనం ఖాయమని దేవుడిని అడ్డుపెట్టుకుని అనుమతి రాకుండా చేశారని మండిపడ్డారు. అయినా తుక్కుగూడ రైతులు ముందుకొచ్చి కాంగ్రెస్ సభకు భూములు ఇచ్చారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసికట్టుగా ఎన్ని కుట్రలు చేసినా సోనియా సభను విజయవంతం చేసేవరకు కాంగ్రెస్ కార్యకర్తలు నిద్రపోరని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ వస్తుం టే.. ప్రభుత్వం సహకరించి విజ్ఞత ప్రదర్శించాల్సిందని, కానీ.. దురదృష్టవశాత్తు విజ్ఞత, విజ్ఞానం కేసీఆర్‌కు లేవని రేవంత్ విమర్శించారు. చివరకు సీడబ్ల్యూసీ సమావేశాలకు తాము ఒక హొటల్ మాట్లాడుకుంటే.. మంత్రి కేటీఆర్ ఆ హొటల్ వాళ్లను బెదిరించి కాంగ్రెసకు ఇవ్వొద్దని చెప్పారని తెలిపారు. ఇవేం చిల్లర రాజకీయాలని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ సమాజం అంతా గమనిస్తోందని, అధికారం ఉందని అణచివేస్తామనుకుంటే ఆటలు సాగవని హెచ్చరించారు.

**కేసీఆర్ రూ.లక్ష కోట్ల దోపిడీ..**

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రూ.లక్ష కోట్ల దోపిడీకి పాల్పడ్డారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రజాకార్లు కూడా ఇంత దోపిడీకి, విధ్వంసానికి పాల్పడలేదన్నారు. కాంగ్రెస్‌పై బీజేపీ, బీ ఆర్ఎస్ కలిసి చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ వచ్చే ఎన్నికల్లో అధికారం సాధిద్దామని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా, మండల, బ్లాక్ అధ్యక్షులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రానున్న వంద రోజుల పాటు పార్టీ కోసం, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కేటాయిం చాలని, అయ్యప్ప, శివ మాలధారణలా సోనియమ్మ మాల వేసుకుని కాంగ్రెస్ దీక్ష చేపట్టి కష్టపడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించేది బూత్ లెవెల్ ఏజెంట్ అని, కాంగ్రెస్ జెండాను మోసే నిఖార్సైన కార్యకర్తలను బూత్ లెవెల్ ఏజెంట్లుగా నియమించుకుందామన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణలో 43 లక్షల డిజిటల్ మెంబర్‌షిప్ చేసుకున్నామని, 90 లక్షల ఓట్లు తెచ్చుకుంటే రాష్ట్రంలో 90 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. వక్ఫ్ భూమిలో ఎంఐఎం సభకు అనుమతి ఇచ్చి.. తుక్కుగూడలోని దేవాదాయ శాఖ భూమిలో కాంగ్రెస్ సభకు అనుమతి ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. దేవుడి భూమి అనే సాకుతో అనుమతి నిరాకరించినా ఆ దేవుడే తమకు దారి చూపారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాణిక్‌రావు ఠాక్రే, భట్టివిక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, మల్లు రవి, అంజన్‌కుమార్‌యాదవ్, మధుయాష్కీ గౌడ్, మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు లక్ష సాయం లిస్టులు.. ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ఎందుకియ్యట్లే

- మొదటి పేజి తరువాయి

పార్టీ నాయకులకు నచ్చినోళ్లకే బీసీ బంధు ఇస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. శనివారం బీజేపీ స్టేట్ ఆఫీసులో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఎమ్మెల్యేలకు రూ. 5 కోట్లు నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఇస్తుండగా, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు మాత్రం ఎగ్గొడుతోందన్నారు. "సీఎం కేసీఆర్ ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కలవరు, గౌరవించరు.

బీసీ బంధులో పేరు నమోదు కోసం అర్హులైనవారిని అధికార పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి మొదలు ఉన్నతాధికారుల వరకు నానా రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. బీసీల్లోని 93 కులాకుగాను కేవలం 14 కులాలకే సాయం చేస్తూ, మిగతా కులాలను పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. స్కీం అమలులో గైడ్ లైన్స్ ఏమాత్రం అమలుకావడం లేదన్నారు. కొన్ని చోట్ల ఒకే ఇంట్లో ఇద్దరికి కూడా ఇస్తున్నారన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు బీసీలకు లక్ష సాయం జాబితాలను ఇవ్వని కలెక్టర్ పై చీఫ్ సెక్రటరీకి, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

ప్రభుత్వ పథకాల అమలులో బీజేపీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఎమ్మెల్యేలను విస్మరిస్తున్నారని రఘునందన్ రావు మండిపడ్డారు. "బీసీ బంధు పథకం కోసం సిద్దిపేట జిల్లా నుంచి ఆన్ లైన్ ద్వారా 26 వేల అప్లికేషన్స్ వచ్చాయి. 55 శాతం ఉన్న బీసీల్లో కేవలం 3 నుంచి 4 శాతం బీసీలకు మాత్రమే అవకాశం కల్పించడం దుర్మార్గం. రాష్ట్రంలో 93 బీసీ కులాల వారందరికీ స్కీం అమలు చేయాలి" ఆయన డిమాండ్ చేశారు.

## వాస్తవాలను కప్పిపుచ్చుతున్న కేంద్రం

- మొదటి పేజి తరువాయి

మన అతిథులకు వాస్తవం తెలియకుండా చేయాల్సిన అవసరం లేదు." అని తన ఎక్స్ అధికారిక ఖాతాలో రాహుల్ పేర్కొన్నారు. ఢిల్లీలో మురికివాడలు కనిపించకుండా షీట్లు అడ్డుగా పెట్టిన వీడియోని కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో షేర్ చేసింది. అంతేకాకుండా వీధుల్లో కుక్కల్ని, పశువుల్ని పట్టి బలవంతంగా ఈడ్చుకువెళుతోన్న దృశ్యాలను.. "ప్రభుత్వం మమ్మల్ని పురుగుల్లా చూస్తోంది.. మేం మనుషులం కాదా.." అంటున్న మురికివాడ వాసి వీడియోలనీ ఆ పార్టీ షేర్ చేసింది. నోరు లేని పేదలు, మూగజీవాల పక్షాన తాము మాట్లాడతామని వెల్లడించింది. కాగా జీ20 సమావేశాలకు వచ్చిన వారు మహాత్మా గాంధీ స్మారకాన్ని సందర్శించనుండడంతో ఢిల్లీ పోలీసులు మున్సిపల్ అధికారులను రాజ్‌ఘాట్ ప్రాంతంలో కోతులు, కుక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసులు ఢిల్లీలో కోతులు, కుక్కల్ని మాత్రమే కాకుండా అనేక మురికివాడల్ని కూడా ఖాళీ చేయించారు. మరోవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ యూరప్ పర్యటనలో ఉన్నారు. ఆయన అక్కడ యూరోపియన్ లా మేకర్స్, విద్యార్థులు, ప్రవాస భారతీయులతో సమావేశాలు నిర్వహించనున్నారు. కాగా రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేని జీ20 ప్రతినిధుల విందుకు ఆహ్వానించకపోవడంతో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహంగా ఉంది. ప్రజాస్వామ్యం లేనిచోట లేదా ప్రతిపక్షం లేని దేశాల్లో మాత్రమే ఇలా జరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిదంబరం విమర్శించారు. భారత్ ఇంకా ఆ దశకు చేరుకోలేదని భావిస్తున్నట్లు చెప్పారు.

**ఒకే సర్కారు**

ఒకే వ్యాపార సంస్థఅదానీ విషయంలో ప్రధాని మోదీ తీరుపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. 'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు' అని మోదీ ప్రవచిస్తున్నప్పటికీ 'ఒకే మనిషి, ఒకే ప్రభుత్వం, ఒకే వ్యాపార సంస్థ' ఉండాలనేదే ఆయన అసలైన విధానమని జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు.

## ఏసీబీ కోర్టులో చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

చేర్చాలని సీఐడీ మెమో దాఖలు చేసింది.

కాగా, టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్డీసీ) కుంభకోణానికి ప్రధాన సూత్రధారి, ఈ కేసులో ప్రధాన నిందితుడు (ఏ%--%1) అయిన నారా చంద్రబాబును సీఐడీ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) శనివారం నంద్యాలలో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

జర్మనీకి చెందిన సీమెన్స్ కంపెనీకి తెలియకుండా ఆ కంపెనీ ముసుగులో రూ.3,300 కోట్ల ప్రాజెక్ట్‌కు ఒప్పందం కుదుర్చుకుని, ఎలాంటి ప్రాజెక్ట్ చేపట్టకుండానే నిబంధనలకు విరుద్ధంగా రూ.371 కోట్లు విడుదల చేయించి.. అందులో రూ.241 కోట్లను కొల్లగొట్టిన చంద్రబాబు అవినీతి బండారం ఆధారాలతోసహా బట్టబయలైంది.

## మొరాకోలో మృత్యుఘోష

- మొదటి పేజి తరువాయి

కంపించడం, కూలిపోవడం, ప్రజలు భయంతో అరుస్తూ వీధుల్లోకి పరుగులు పెట్టడం, దట్టమైన దుమ్ము నుంచి కొందరు బయటకు వస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. శిథిలాలు, మృతదేహాలు, క్షతగాత్రులు, ప్రజల హాహాకారాలతో మరకేశ్, అల్ హౌస్ నగరాల్లో భీతావహ పరిస్థితి నెలకొంది. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 3.40 గంటల సమయంలో ఈ భూకంపం సంభవించింది. మొరాకో ప్రజలు ఈ భూకంపంతోనే నిద్రలేచారు. చాలా మంది భూకంపం తర్వాత కూడా ఇండ్లలోకి వెళ్లడానికి భయపడ్డారు. తెల్లవారిన తర్వాత కూడా రోడ్లపైనే ఉండిపోయారు.

**ఆరు దశాబ్దాల్లోనే అతి తీవ్రమైనది**

మరకేశ్ నగరానికి నైరుతి దిశగా 71 కిలోమీటర్ల దూరంలో అట్లాస్ పర్వత శ్రేణుల్లో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. భూకంప కేంద్రం 18.5 కిలోమీటర్ల లోతులో ఉందని, భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.8గా నమోదైందని పేర్కొన్నారు. 19 నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భూకంపం సంభవించినట్లు వారు వివరించారు. మొరాకోలో గడిచిన ఆరు దశాబ్దాల్లో ఇంత తీవ్రమైన భూకంపం సంభవించలేదని తెలిపారు. ఈ భూప్రకంపనల ప్రభావం మొరాకో పొరుగు దేశాలైన అల్జీరియా, పోర్చుగల్‌లోనూ కనిపించింది. భూకంపం కారణంగా మొరాకోలో 12వ శతాబ్దం నాటి ఓ మసీదు సహా పలు చారిత్రక కట్టడాలు ధ్వంసం అయ్యాయి. మరకేశ్ ఓల్డ్ సిటీ గోడలు దెబ్బతిన్నాయి. ఇది మొరాకో ప్రపంచ వారసత్వ కట్టడం. మరకేశ్ నగరం తీవ్రంగా దెబ్బతిన్నది. భారీ ఎత్తున ఆస్తి నష్టం సంభవించింది. చాలా ప్రావిన్సుల్లో ఆస్పత్రులు క్షతగాత్రులతో కిక్కిరిసిపోయాయి.

**సహాయ చర్యలకు ఇబ్బంది**

భూకంప కేంద్రం ఉన్న అట్లాస్ పర్వతశ్రేణులు, ఆ చుట్టుపక్కల ఐదు ప్రావిన్సులో భారీగా ఆస్తి, ప్రాణనష్టం సంభవించింది. భవనాల శిథిలాలు రోడ్లపై పడిపోవడంతో సహాయ కార్యక్రమాలకు ఆటంకం కలుగుతోంది. భూకంప కేంద్రం ఉన్న చోట సహాయ చర్యలు చేపట్టడం చాలా ఇబ్బందిగా మారింది. మొరాకో సైన్యం, ఎమర్జెన్సీ సిబ్బంది రోడ్లపై శిథిలాలను తొలగిస్తూ.. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలిస్తున్నారు. కుప్పకూలిన భవనాల కింద వందలామంది చిక్కుకున్నట్లు తెలుస్తోంది. మొరాకోకు సాయం చేయడానికి భారత్, తుర్కియే, జర్మనీ, ఫ్రాన్స్, రష్యా, ఉక్రెయిన్ సాయం పెంచాయి. సహాయ కార్యక్రమాల కోసం తమ గగనతలం ఉపయోగించుకోవాలని అల్జీరియా ప్రకటించింది. అయితే, మొరాకో ప్రభుత్వం అధికారికంగా విదేశీ సాయం కోరలేదు. విదేశీ సాయానికి మొరాకోలో ప్రభుత్వం అనుమతి తప్పనిసరి

**సమష్టిగా సాయం చేద్దాం: మోదీ**

మొరాకోలో భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల పట్ల సంతాపం ప్రకటించారు. ఈ క్లిష్ట సమయంలో మొరాకో ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి భారత్ సిద్ధంగా ఉందని ప్రకటించారు. మొరాకోకు సమష్టిగా సాయం చేయాలని జీ20 ప్రారంభోపన్యాసంలో కూడా మోదీ పిలుపునిచ్చారు. కాగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో సంభవించిన వరుస భూకంపాలతో తుర్కియేలో దాదాపు 30వేల మంది చనిపోయిన సంగతి తెలిసిందే.

## ఒకేరోజు 1,603 దరఖాస్తులు

- మొదటి పేజి తరువాయి

(తమ ఆఫీసు ప్రతినిధి ద్వారా అందజేత), శేరిలింగంపల్లికి గజ్జల యోగానంద్, రాజేంద్రనగర్ నుంచి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, సికింద్రాబాద్ నుంచి మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, షాద్‌నగర్‌కు మాజీ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి కుమారుడు మిథున్‌రెడ్డి, సనత్‌నగర్ సీటుకు మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఆకుల విజయ, జనగామ నుంచి ఆ జిల్లా అధ్యక్షుడు బేజాది బీరప్ప, పాలకుర్తి టికెట్ కోసం సీనియర్ జర్నలిస్ట్ యెడ్ల సతీష్ కుమార్ తదితరులున్నారు.

ఆదివారంతో దరఖాస్తుల స్వీకారం ముగుస్తున్నా బీఆర్ఎస్, కాంగ్రెస్, ఇతర పార్టీల నుంచి నేతల చేరిక, బీజేపీ నుంచి ముఖ్యనేతల పోటీకి సంబంధించి కొన్ని స్థానాలకు అభ్యర్థుల ఖరారుకు ఇంకా అవకాశం ఉంటుందని పార్టీ వర్గాల విశ్వసనీయ సమాచారం. అందువల్ల ఇతర పార్టీల నుంచి బలమైన నేతలొచ్చే కొన్ని నియోజకవర్గాలతోపాటు రాష్ట్రంలోని పార్టీ కీలక నేతలకు సంబంధించి దరఖాస్తులు లేకుండానే ఆయా స్థానాలకు వారి అభ్యర్థిత్వాలను పరిశీలించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇందుకు అనుగుణంగా వలస నేతలతోపాటు పార్టీ ముఖ్య నేతలకు కొంత వెసులుబాటు ఉంటుందని పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ వంటివి ఎన్నికల దాకా ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగనుందని పార్టీ ముఖ్యనేత ఒకరు 'సాక్షి'కి తెలిపారు. కాగా, గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్‌ను ఎంపిక చేయాలని కోరుతూ ఆ పార్టీ గజ్వేల్ నేతలు శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**డోర్నకల్ సెప్టెంబర్ 9 శుభ తెలంగాణ :**డోర్నకల్ మున్సిపల్ పరిధిలోని ఎస్సీ బీసీ కాలనీ ఎస్టి హాస్టల్ ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనడంతో ఒకరు అక్కడికి ఎక్కడ మృతి చెందగా మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది.


గార్ల మండలం లింగ్య తండా కు చెందిన సురేష్, బోడ సుమన్ ఖమ్మం షాపింగ్ మాల్ లో పనిచేస్తున్నారు పనిచేస్తుంటారు. రోజు లాగానే ఖమ్మం బైక్ మీద వెళుతుండగా డోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన వీఆర్ఏ సతీష్, అమ్మపాలెం నుండి డోర్నకల్ కు వస్తున్న క్రమంలో ఎదురు ఎదురుగా రెండు బైకులు ఢీకొనడంతో సుమన్ అనే వ్యక్తి స్పాట్లోనే మృతి చెందాడు... పక్కనే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన స్థానికులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

# ప్రతి ఇంట్లో భగవద్గీత పుస్తకం ఉండాలి లింగంపల్లి చంద్ర ప్రకాష్



**శుభ తెలంగాణ :** చింతపల్లి మండల కేంద్రంలోని ప్రతి గడపకు భగవద్గీతను అందజేయాలని చంద్ర ప్రకాష్ విశ్వహిందూ పరిషత్%డ% బజరంగ్దళ్ కమిటీ సభ్యులకు మరియు చింతపల్లి హైందవభక్తులకు అందరికీ భగవద్గీతను అందజేస్తారు ఈ వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా ప్రతి హైందవ గడపకు భగవద్గీతను అందజేయాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని మన హైందవ నాయకులు ప్రతి ఒక్కరు ప్రతి గడపకు అందజేసి మన సనాతన ధర్మం గురించి రాబోయే తరాలకు కూడా తెలియజేయాలని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలి

## ప్రజాకవి, స్వాతంత్ర సమరయోధుడు, పద్మ విభూషణ్ కాళోజి నారాయణ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలా వేసి ఘనంగా నివాళ్లు అర్పించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.





**శుభ తెలంగాణ :**వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ కార్యలయంలో ప్రజాకవి, స్వాతంత్ర సమరయోధుడు, పద్మ విభూషణ్ కాళోజి నారాయణ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలా వేసి ఘనంగా నివాళ్లు అర్పించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ కాళోజి నారాయణ చాలా గొప్ప ప్రజా కవి మరియు తెలంగాణ వాది అని పేర్కొనడం జరిగినది,కాళోజి 20 ఏళ్లకే దేశం కోసం జైలు వెళ్ళడానికి కూడా వెనుకాడలేదని, ఆయన రచనలు మానవాళికి స్ఫూర్తి అని అని అన్నారు. .అదేవిదంగా కాళోజి నారాయణ జ్ఞాపకార్థం మరియు తెలంగాణ కోసం అయన పడిన తపనను గుర్తించి

ముఖ్యమంత్రి కెసిఆర్ కాళోజి జయంతి నాడు తెలంగాణరాష్ట్ర బాషా దినోత్సవం గా ప్రకటించడం జరిగినది అని నేడు ఆ మహనీయుడి జయంతి సందర్బంగా తెలంగాణరాష్ట్ర బాషా దినోత్సవం గా జరుపుకుంటున్నామని ప్రభుత్వ విప్ గాంధీ చెప్పడం జరిగినది అదేవిధంగా పుట్టుక నీది ,చావు నీది బ్రతుకంతా దేశానిది అని కాళోజి చేపినట్టుగానే తన దేహాన్ని మరణం తర్వాత కాకతీయ మెడికల్ కాళశాలకు ఇవ్వడం జరిగినది అని, గొప్ప మహనీయుడు అని గాంధీ గుర్తు చేసినారు .తెలంగాణ భాషను ,నుడికారాన్ని అతిగా ప్రేమించి తన భాషే తెలంగాణ భాష అని నిక్కచ్చిగా చెప్పిన భాషాభిమాని ,ప్రజా కవి కాళోజి అని ,అయన స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైనదని ,ఆ మహనీయుడి జయంతిని తెలంగాణ బాషా దినోత్సవం గా జరుపుకోవడం గర్వకారణమని గాంధీ చెప్పడం జరిగినది అదేవిదంగా కాళోజి తెలంగాణ కోసం విశేషకృషి చేసారని ,ఆ ప్రజల మనిషి కి ఘనంగా నివాళ్లు అర్పిస్తున్నామని ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ పేర్కొనడం జరిగినది , ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన చూపిన బాటలో నడవాలని, ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. మరియు బీ ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్ గుప్తా జన్మదిన సందర్బంగా ఎమ్మెల్యే గాంధీ ఆశీర్వదించడం జరిగినది

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ప్రైవేటు ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, చాంద్ పాషా, రజినీకాంత్,ప్రభాకర్,శ్రీహరి,రాము ,పద్మ, ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దండు గుల రామకృష్ణ, మీడియా విభాగం అధ్యక్షులు ఎర్ర యాకయ్య రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ మోహన్ నాయక్, రాష్ట్ర నాయకులు ఆనంద్ కుమార్ గుప్తా , రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ , లింగంపల్లి మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లెల జయ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఓంకారేశ్వర శివాలయం ప్రథమ వార్షిక మహోత్సవ పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



**శుభ తెలంగాణ :**కూకట్పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లో గల శ్రీ ఓంకారేశ్వర శివాలయం, భక్త మార్కండేయ దేవాలయం ప్రథమ వార్షిక మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, శ్రీధర్ రెడ్డి , ప్రభాకర్ , విఠల్ , అనంత రాములు, ఆంజనేయులు, సాంబశివుడు, సుదర్శన్, నర్సింహ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల వినూత్న నిరసన

- **8వ రోజుకు చేరుకున్న కార్మికుల సమ్మె.**
- **సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తాం.**
- **తొలగింపులు,బెదిరింపులను మానుకోవాలి.**
- **కార్మికులకు స్పష్టమైన హామీ ఇవ్వాలి.**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**కొమురం భీం జిల్లా// జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు గత 8 రోజులుగా నిరసనలు పాల్గొంటున్న వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర శ్యాం నాయక్ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

సమస్యలు పరిష్కరించమని డిమాండ్ చేస్తూ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులు వినూత్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి ఆసిఫాబాద్లో భిక్షాటన కార్యక్రమం చేశారు. కంపెనీ యాజమాన్యం కార్మికులకు ఇచ్చిన శోకస్ నోటీసు కాపీలను అంబేద్కర్ చౌక్ వద్ద దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా, అల్లూరి లోకేష్, దుర్గం లింగయ్య మాట్లాడుతూ,

జీవో నెంబర్ 60 ను అమలు చేయాలని ,ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులరైజేషన్ చేయాలని, పెండింగ్లో ఉన్న 4 నెలల జీతాలను ఇవ్వాలని, ప్రతి కార్మికునికి సంబంధిత అధికారులే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పని ప్రదేశంలో ప్రమాదవశ్యత్తు చనిపోయిన కార్మికుల కుటుంబాలకు 50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, మిషన్ భగీరథ కాంట్రాక్ట్



కార్మికులకు ట్రావెలింగ్ చార్జెస్, ఫోన్, పెట్రోల్ బిల్లు అల్వేస్ కింద 5000 ఇవ్వాలని, మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులకు %గ్రాజు% కిట్స్ ఇవ్వాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలని, కంపెనీ యాజమాన్యం డబ్బులను ఇవ్వకుండా 5 సంవత్సరాల నుంచి ఈపీఎఫ్ పెండింగ్లో పెట్టింది. వెంటనే ఈపీఎఫ్ డబ్బులు కార్మికుల ఖాతాలో జమ చేయాలని, కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని, అధికారులు, కంపెనీ యాజమాన్యం, కార్మికులను బెదిరింపులు, తొలగింపులను అరికట్టాలని, సమ్మె కాలపు వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ డిమాండ్లపై సంబంధిత అధికారులు కంపెనీ యాజమాన్యం స్పష్టమైన హామీ ఇవ్వాలి.

ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులు రాజేష్, ప్రేమ్దాస్, రాహుల్, భీమ్రాజ్, శ్రీనివాస్, రాందేవ్, సురేష్, బండు తదితరులు పాల్గొన్నారు.

# 5వరోజు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**శుభ తెలంగాణ :** దాదాపు 600 మందికి ఉచిత కంటి పరీక్షలు చేసి అద్దాలను పంపిణీ చేసిన ట్రస్ట్ యాజమాన్యం

ట్రస్ట్ ద్వారా సామాజిక సేవ- రాజకీయంగా ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే మా ఏకైక లక్ష్యం ఖబిక్షపతి యాదవ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కంటి వెలుగు కనుమరుగయ్యింది- మా ట్రస్ట్ సేవలు ప్రజలకు పరిమితమయ్యాయి- రవి కుమార్ యాదవ్

ఈరోజు లింగంపల్లి డివిజన్ పాపి రెడ్డి కాలనీ రాజీవ్ గృహకల్ప లో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్ ట్రస్ట్ సెక్రటరీ రవి కుమార్ యాదవ్ గార్ల ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించి నిరుపేదలకు కంటి అద్దాలను పంపిణీ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు అనే ఒక కార్యక్రమాన్ని తీసుకొని తూతూ మంత్రంగా కొన్ని రోజులు మాత్రమే నాసిరకం కంటి అద్దాలనిచ్చి చేతులు దులుపుకున్నారు కానీ నిరంతరం,బడుగు, బలహీన వర్గాల వారికి అందుబాటులో ఉంటూ కంటి సమస్యలు ఉన్నవారికి కంటి అద్దాలను, విద్య పరంగా సమస్యలున్న వారికి ఉచిత నోట్ బుక్స్, ఆర్థిక సహాయం అందిస్తూ అందరి మన్నలను పొందుతున్నామని అన్నారు ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్.

ట్రస్ట్ కార్యక్రమాల ద్వారా పేదవారికి సామాజిక సేవ రాజకీయ కార్యక్రమాల ద్వారా ప్రజా సమస్యలపై ఎనలేని పోరాటం చేసి సంఘంలో ఒక మంచి గుర్తింపు తెచ్చుకోవడమే మా ఏకైక లక్ష్యం అని రవి కుమార్ యాదవ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎల్లేష్, అనిల్ కుమార్ యాదవ్, రమేష్, విజయలక్ష్మి, అరుణ, నర్సింగ్ యాదవ్, కోటి, రాజు, సుశీల, అంకమ్మ, భద్ర ,నీలకంఠారెడ్డి, అప్పారావు, మొదలవారు పాల్గొన్నారు.

# పటేల్ చెరువు మరమ్మత్తు పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ

**శుభ తెలంగాణ :**మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు వద్ద జరుగుతున్న చెరువు కట్ట మరమత్తులను మరియు గండి పూడ్చే పనులను మరియు అలుగు స్థితిగతులను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు %ణజు% నళిని మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, హరి తదితరులు పాల్గొనడం జరిగింది.

# మేడ్చల్ ఎమ్మెల్యే టికెట్ బీసీలకే కేటాయించాలి

- **అభ్యర్థిత్వం కొరకై దరఖాస్తు ఇచ్చిన గాలి సంపత్ యాదవ్**
- **మేడ్చల్ ఎమ్మెల్యే టికెట్ ని బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని కలిసిన గాలి సంపత్ యాదవ్.**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా శుభ తెలంగాణ :**బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా తమకి స్థానం కల్పించాలని

మేడ్చల్ ఎం ఎల్ ఏ టికెట్ ని బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని కేంద్ర మంత్రి, బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు"కిషన్ రెడ్డి ని కోరడం జరిగింది,అభ్యర్థిత్వం కొరకై దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతు మేడ్చల్ జిల్లాలో బీసీలు అధిక సంఖ్యలో ఉన్నందున జనాభా ప్రాతిపదికన బి ఆర్ ఎస్ ప్రత్యర్థి మంత్రి మల్లారెడ్డి పై విజయం సాధించడానికి తప్పకుండా మేడ్చల్ టికెట్ ని బిజెపి పార్టీ బీసీలకే కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ,ఈ అవకాశాన్ని నాకు కల్పిస్తే మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు ఎదురుకొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి కొరకై శాయ శక్తుల కృషి చేస్తానని వాగ్దానం చేస్తూ,తప్పకుండా అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి మేడ్చల్ గడ్డపై బిజెపి జెండా ఎగరవేస్తానని దీమా వ్యక్తం చేయడం జరిగింది. నా అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపి ప్రోత్సహించిన మేడ్చల్ జిల్లా బీజేపి కుటుంబ మిత్రులందరికీ హృదయ పూర్వకంగా పేరు పేరున ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీజేపి కార్యదర్శి పుణ్యరాజు, మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సుజాత నాయక్ , మరియు జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి సాహితి ,జిల్లా మహిళా మోర్చా సోషల్ మీడియా పద్మావతి , కిసాన్ మోర్చా జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ తోట నరేష్ పటేల్ ,ఓబీసీ మోర్చా జిల్లా ఎగ్జ్ క్యూటివ్ మెంబర్ ముని పుష్పరాజు, కిసాన్ మోర్చా జిల్లా ఎగ్జ్ క్యూటివ్ మెంబర్ ఎస్. వెంకట్ రెడ్డి,దమ్మాయిగూడ మున్సిపాలిటీ బీజేపి ఉపాధ్యక్షులు బలరామ్ ఠాకూర్ సింగ్,మరియు దమ్మాయిగూడ మున్సిపాలిటీ బీజేపి కార్యదర్శి బీలకంటి దర్మేందర్,దమ్మాయిగూడ కిసాన్ మోర్చా అధ్యక్షులు సురేందర్ రెడ్డీ, దమ్మాయిగూడ మున్సిపాలిటీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి వంగేటి శోభగారు, బాలాజీనగర్ కాలనీ అధ్యక్షులు బిక్షపతి గౌడ్ , మాజీ అధ్యక్షులు సురేష్ , మరియు బాలాజీనగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి శంకర్ పటేల్ , దమ్మాయిగూడ ఆదర్శ యూవజన యూత్ అధ్యక్షులు మరియు 250 భూత్ బి ఎల్ ఏ నిఖిల్, వివిధ కాలనీలా వాసులు,భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది,



## శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఎగిరేది బీజేపీ జెండానే- గజ్జల యోగానంద్



**శుభ తెలంగాణ :**శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బీజేపీ %మీూా% గా గజ్జల యోగానంద్ అభ్యర్థిత్వం దరఖాస్తు.

శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి యోగానంద్ కు మద్దతు గా కదలి వెళ్లిన కాషాయం దండు.


బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యాలయం (నాంపల్లి) నందు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బీజేపీ %మీూా% అభ్యర్థిత్వం కోసం, శేరిలింగంపల్లి కంటెస్టెడ్ %మీూా% గజ్జల యోగానంద్ దరఖాస్తు చేశారు. ఈ సందర్బంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి కార్యకర్తలతో భారీ ర్యాలీ గా బయలుదేరి రాష్ట్ర పార్టీ కార్యాలయం దగ్గరికి చేరుకున్నారు. ఈ సందర్బంగా యోగానంద్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని దృడమైన సంకల్పం ఉందని యోగానంద్ అన్నారు. పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకున్న పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉంటామని, నిరంతరం ప్రజలలో ఉంటూ బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని యోగానంద్ తెలియజేసారు.

జరగబోయే సర్వత్రిక ఎన్నికలలో పార్టీ ఎవరికి అవకాశం ఇచ్చిన ఒక కార్యకర్తలా పనిచేస్తామని, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో కచ్చితంగా బీజేపీ జెండా ఎగురవేస్తామని యోగానంద్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మరియు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లికా రెడ్డి స్వగృహ ఫుడ్స్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ




**శుభ తెలంగాణ :**హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మదినగూడాలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్లికా రెడ్డి స్వగృహ ఫుడ్స్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాలా హరీష్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, లక్ష్మారెడ్డి, బాబు మోహన్ మల్లేష్ , జనార్దన్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**శుభ తెలంగాణ :**ఇ రోజు ఇటికేపల్లి గ్రామం లో %మీూా% గారి అదేశాల మేరకు సర్పంచ్ విట్టమ్మ-కిష్టారెడ్డి మరియు యుత్ అద్యక్షులు శేరు గారి అద్వర్యం లో ఉచిత లెర్నింగ్ లైసెన్స్ పంపిని చెయ్యడం జరిగింది

# మంత్రి జగదీశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులతో సాయినాధునికి ప్రత్యేక పూజలు



**శుభ తెలంగాణ :** చింతపల్లి మండల కేంద్రంలోని సాయినాధునికి జగదీశ్వర్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు చింతపల్లి మండల కేంద్రంలో కొలువు తీరిన సాయినాధుని దేవాలయంలో నూతనంగా నిర్మించిన సాయి కృష్ణ గోకులం గోశాలను ప్రారంభించడానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సాయినాధుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ చైర్మన్ మంచికంటి ధనంజయ ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఆలయ చైర్మన్ సాయినాధుని శాలువతో సత్కరించి సాయినాధుని వస్త్రాన్ని మంత్రికి అందజేశారు నూతన సాయి కృష్ణ గోకులాన్ని మంత్రి ప్రారంభించారు చింతపల్లి మండలంలో వివిధ అభివృద్ధి పనులను గడియ గౌరారం నెల్వాలపల్లి బీటీ రోడ్లల ప్రారంభోత్సవాలు శంకుస్థాపన గుంటకంట్ల జగదీశ్వర్ రెడ్డి చేశారు ఈ కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ,మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ ,దేవరకొండ ఆర్డిఓ చింతపల్లి తహసిల్దార్, చింతపల్లి సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ ,గ్రామ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి , బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నట్వా గిరిధర్,కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి ,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గున్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దోంతం చంద్రశేఖర్ రెడ్డి, వింజమూరి రవి, కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్ , సర్పంచులు అధికారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా మైసమ్మ తల్లి దేవాలయం విగ్రహ ప్రతిష్ట

● పాల్గొన్న మాజీ సర్పంచ్ రాజు నాయక్, ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**యాచారం మండలం నందివనపర్తి లో మైసమ్మ తల్లి దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ రాజు నాయక్ అధ్యర్యం లో నిర్వహించారు.అనంతరం అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమాలు అనంతరం అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణం తోనే మానవ జీవితంలో ఆధ్యాత్మిక చింతన అలరారుతోందని గ్రామంలో అమ్మవారి దేవాలయాన్ని నిర్మించుకొని విగ్రహాన్ని ప్రతిష్టించడం అభినందనీయమని అన్నారు. ఆలయాల నిర్మాణానికి భవిష్యత్తులో మరింత సహకరించినట్లు రాజు నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు తెలుగమల్ల ప్రవీణ్, కొండాపురం జంగయ్య, కొండాపురం శ్రీశైలం, ముచ్చర్ల సతీష్, నిట్టి బీరప్ప, తెలగమల్ల ప్రశాంత్,గణేష్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన యువకులు



**శుభ తెలంగాణ :** తిరుమలగిరిలో ఎమ్మెల్యే కిషోర్ నివాసంలో నుతనకల్ మండలం మాచనపల్లి గ్రామంలోని ఎస్సీ కాలని నుండి వివిధ పార్టీలకు చెందిన యువకులు ముల్కలపల్లి నగేష్, ముల్కలపల్లి సైదులు, మంద గణేష్, మంద శేఖర్, మంద వంశీ, ముల్కలపల్లి గణేష్, మంద ముత్తయ్య, కంచనపల్లి మల్సూర్, ముల్కలపల్లి రవి, మంద రవి, కొమ్ము సురేష్, మంద నాగేష్ మంద రాములు వారితో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై శనివారం తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది.నూతనంగాబీఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్నా మల్లయ్య యాదవ్, జడ్పీటీసీ దామోదర్ రెడ్డి మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థిని కళ్లెం పావని ని అభినందించిన

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**యాదగిరిగుట్ట మండలంలోని చోల్లేరు గ్రామానికి చెందిన కళ్లెం కల్పనా - వెంకటేశ్ కుమార్తె కళ్లెం పావని ఇటీవల నీట్ ఎగ్జామ్ లో మంచిర్యాంకు తెచ్చుకొని సంగారెడ్డి లోని జి ఎస్ జి ఆర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్ కళ్లెం పావని ని శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పావని ఎంబిబిఎస్ పూర్తి అయ్యేవరకు తాను అన్ని విధాల అండగా ఉంటానాని, నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానాని అన్నారు. ఈ కార్యక్రమంలో మూటకొండూర్ మండల బి.జె.పి అధ్యక్షులు జొరుక ఎల్లేష్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు దండు ఉపేందర్, మూటకూండూర్ మండల కార్యదర్శి యెల్లంల శ్రీధర్ రెడ్డి, మండల కిసాన్ మెర్చా అధ్యక్షులు అనంతుల పాండురంగా రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ సుదగాని ఉదయ్ కిరణ్ గౌడ్, మండల నాయకులు పల్లా జితేందర్ రెడ్డి, వర్టూర్ బూత్ అధ్యక్షులు పల్లె నరేశ్, చందేపల్లి బూత్ అధ్యక్షులు మార్క రాజు గౌడ్, గుండ్లపల్లి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బినగర్ ప్రజా సమస్యలపై మూడోరోజు విస్తృతంగా పాదయాత్ర చేపడుతున్న

### ఎల్బినగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి..

**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**నేడు మూడవ రోజు ప్రజా చైతన్య పాదయాత్రలో భాగంగా వనస్థలిపురం డివిజన్ గుంటి జంగయ్య కాలనీలో, జంగయ్య విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం కృష్ణానగర్, శక్తి నగర్, వెంకటరమణ కాలనీ, శ్రీనివాసపురం కాలనీ, ప్రభుత్వ ఆసుపత్రి మరియు రెడ్ ట్యాంక్ ఏరియా, ప్రశాంత్ నగర్,అభ్యుదయ నగర్, ఎస్ఎఫ్ఐ కాలనీ మీదుగా జాంగిర్ నగర్ వరకు పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. అవస్థల వనస్థలిగా... డివిజన్ మారిందని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై మండిపడ్డారు. వనస్థలిపురం హుడా ఓపెన్ ఆడిటోరియం మినీ రవీంద్ర భారతి గా మారుస్తానన్న సుధీర్ రెడ్డి హామీ నేటికీ ఆచరణ సాధ్యం కాలేదన్నారు. వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో అదనపు అంతస్తు నిర్మించి లిఫ్ట్ సౌకర్యం కల్పించి రోగులకు మెరుగైన సేవలందించాల్సింది. సరిపోను వైద్య సిబ్బంది లేకపోయినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.



అదేవిధంగా గుంటి జంగయ్య కాలనీలో డ్రైనేజీ సమస్యలు ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ దగాకోరు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి సరైన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని, ప్రతి సమస్యలను పరిష్కరించుకుందామని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటి జంగయ్య కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, మహిళా నాయకులు భాను, రాణి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లిదేవరకొండ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలి -నేనావత్ సుమన్ నాయక్



**శుభ తెలంగాణ :** చింతపల్లి మండలంలోని దేవరకొండ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు . దరఖాస్తు చేసుకున్న: సుమన్ నాయక్ చింతపల్లి మండలంలోని భోటిమీది తండాకు చెందిన బీజేపీ ఎస్టీ సెల్ అసెంబ్లీ కన్వీనర్ నేనావత్ సుమన్ నాయక్. హైదరాబాదులోని బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారికి అందించి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలన్నారు. తనకు అవకాశం కల్పిస్తే నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలను న్యాయం చేస్తానని తెలిపారు. ఆర్ఎస్ఎస్ తో కూడా తనకు అనుబంధం ఉందని తెలిపారు.

## సాయిరెడ్డి గూడెం లో ఘనంగా కాటమయ్యా బోనాలు -రవీందర్ గౌడ్



**శుభ తెలంగాణ :**చింతపల్లి మండలంలోని సాయిరెడ్డిగూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా కాటమయ్యా బోనాలు. మహిళలు గ్రామ పెద్దల తోటి కలసి డప్పు సప్పుల తోటి ఆనాటి నుండి ఈనాటి వరకు ఆనవాయితీగా బోనాలు తీసిన తర్వాత గ్రామదేవతలకు మొక్కులు సమర్పించుకుంటునారు గ్రామ సర్పంచ్ కేశగొని రవిందర్ గౌడ్,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దగ్గరుండి ఏర్పాట్లు చూసుకున్నారు గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేశారు ,

## డ్రవింగ్ లైసెన్స్ పత్రాలు అందజేత



**శుభ తెలంగాణ :**ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అదేశాల మేరకు మండలం లోనీ శనివరం ఇటీకెపల్లి గ్రామంలో సర్పంచ్ విట్టమ్మ కిష్టారెడ్డి మరియు గ్రామ యూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఉచిత లార్నిగ్ పత్రాలను అందచేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పాండురగరెడ్డి, ఆకుల సంగనా, మమ్మద్ సద్దాం, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాదయాత్రలో పాల్గొన్న భక్తులు ..



**శుభ తెలంగాణ :** శ్రావణమాసం ఆఖరి శనివారాన్ని పురస్కరించుకొని నిజాంసాగర్ మండలం అంజనాద్రి క్షేత్రం నుండి తడ్కల్ మండలం ఎం పల్లి హనుమాన్ మందిరం వరకు ప్రజలందరూ సుకాసంతోషాలతో ఉండాలని స్వచ్ఛంద సేవా సంస్థ మరియు అంజనాద్రి క్షేత్ర వ్యవస్థాపకులు శ్రీ కిషోర్ పంతులు నిర్వహిస్తున్న మహా పాదయాత్రలో పాల్గొన్న భాజపా జిల్లా అధ్యక్షురాలు శ్రీ కుమారి అరుణ తార భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి రాము జిల్లా ఓబీసి ఉపాధ్యాక్షులు అశోక్ రాజ్ పిట్లం మండల అధ్యక్షులు అభినయ్ రెడ్డి గోలి లక్ష్మణ్ జాదవ్ పండరి కిషోర్ పంతులు తదితర భక్త బృందం భగవంతుని నామ స్మరణతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రాజు నాయక్ జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**అనితరసా ధ్యుడు, అపర భగీరథుడు,నా అన్న వారి కోసం ఎంతకైనా తెగించే తత్వం పేద ప్రజల ఆశా జ్యోతి,యువతకు మార్గదర్శి, ప్రజా సేవకై జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు యాచారం మండల నందివనపర్తి గ్రామానికి చెందిన బి.ఆర్.యస్ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ వర్త్యావత్ రాజు నాయక్ తన నివాసంలో గ్రామస్తుల మధ్యలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఆశీర్వాదం తీసుకున్నారు. టిఆర్ఎస్ నాయకులు గ్రామ యువకులు మహిళలు హాజరై కేక్ కట్ చేయించి, శాలువాలు, పూల బొకేలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వివిధ నాయకులు గ్రామస్తులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో ఉన్నత ఉండాలని ప్రజలు కోరుకున్నారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దీవించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు తెలుగమల్ల ప్రవీణ్,జంగయ్య,సతీష్, బీరప్ప,ఎల్లేష్,మహేష్,కృష్ణ,ప్రశాంత్, టిఆర్ఎస్ నాయకులు అ అభిమానులు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే టికెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న బంగారపు లింగస్వామి



**వలిగొండ శుభ తెలంగాణ :**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో... భువనగిరి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిత్వం కొరకు భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంటు కన్వీనర్ బందారపు లింగస్వామి గౌడ్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏలే చంద్రశేఖర్,సీనియర్ నాయకులు శీలోజు శ్రీరాములు, వలిగొండ మండల అధ్యక్షులు నాగెల్లి సుధాకర్ గౌడ్, బచ్చు శ్రీనివాస్, %దీజీవీ% మండల అధ్యక్షులు రేగూరి అమరేందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న మార్కెట్ చైర్మన్ పైల్ల రాజవర్ధన్ రెడ్డి



**వలిగొండ శుభ తెలంగాణ :** వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన సర్పంచ్ తుమ్మల వెంకట్ రెడ్డి తండ్రి తుమ్మల నారాయణరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా దశదినకర్మలో పాల్గొన వలిగొండ మార్కెట్ చైర్మన్ పైళ్ల రాజవర్దన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి.సర్పంచులు గూడూరు శివశాంత్ రెడ్డి సోలిపురం సాగర్ రెడ్డి కొమురెల్లి సంజీవరెడ్డి చీమల కొండూరు సర్పంచ్ జిలుగు సతీష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందచేత -ముచ్చర్ల యాదగిరి



**శుభ తెలంగాణ :** చింతపల్లి మండల వార్త రిపోర్టర్ అలీ తల్లి అశ్వస్థతకు గురై హైదరాబాద్ మ్యాక్స్ క్యూర్ హాస్పిటల్ లో ఐసీయూలో గత వారం రోజులుగా చికిత్స పొందుతున్నారు .శనివారం విషయం తెలుసుకున్న చింతపల్లి సర్పంచ్ %ఉ%నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముచర్ల యాదగిరి హాస్పిటల్ లో వారిని పరామర్శించి,ఆసుపత్రి ఖర్చుల నిమ్మిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.అనంతరం డాక్టర్ల తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.విలేకరు కుటుంబ సభ్యులు యాదగిరికి కృతజ్ఞతలు తెలిపారు...

# ఉద్యమకారులు ఎవరు ఆత్మహత్యలకు పాల్పడవద్దు

**ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్**



**వలిగొండ శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక త్యాగాలు చేసి ఆర్థికంగా చితికిపోయిన ఉద్యమకారులు. ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు కరీంనగర్ జిల్లా కేంద్రంలో. కుక్క మల్లయ్య అనే ఉద్యమకారుడు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక పోరాటాలు చేసి ఆర్థికంగా నష్టపోయి తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ఉద్యమకారులకు గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదనతో నా చావుతోనైనా న్యాయం జరుగుతదేమో అనే ఉద్దేశంతో. ఉద్యమకారుడు కుక్క మల్లయ్య ఆత్మహత్య చేసుకోవడంతో ప్రాణాపాయ స్థితి నుంచి బయట పడి కోలుకుంటుండడం పట్ల ఎవ్వరూ కూడా అధైర్యపడవద్దని ఆత్మహత్య చేసుకోవద్దని ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఇంకా ఉద్యమకారులు ఆత్మహత్య చేసుకోక ముందే ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు అనేక బలిదానాలతో త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణలో నేడు ఉద్యమకారుల పరిస్థితి అవమానకరంగా ఉండడంతో ప్రభుత్వం వెంటనే ఉద్యమకారుల స్థితిగతులను అర్థం చేసుకొని న్యాయం చేయాలని లేని పక్షంలో రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులు ప్రభుత్వం దించడం కూడా అంత కష్టమేమి కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సమావేశంలో. ఎస్కే చాంద సంగిశెట్టి జనార్ధన్. శ్రీనివాస్ .ఉమా. కళ్యాణి. నరసింహ యాదగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో కామ్రేడ్ మావో 47 వర్ధంతి

- కామ్రేడ్ మావోకు విప్లవ జోహార్లు
- భారతదేశ విముక్తికి విప్లవ పందాయే సరైన మార్గం



**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..మార్క్స్ట్ మహోపాధ్యాయులు జన చైన నేత కామ్రేడ్ మావో 47వ వర్ధంతి సందర్భంగా శనివారం బయ్యారం మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థలం వద్ద సిపిఎంఎల్ ప్రజాపంద బయ్యారం సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ మావో కు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఎంఎల్ ప్రజా పందా బయ్యారం సంయుక్త మండల కార్యదర్శి బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ భారత దేశం దోపిడి నుండి విముక్తి కావాలంటే విప్లవపందే సరైన మార్గం అని అన్నారు చైనా దేశంలో భూస్వాముల దోపిడి పీడనం నుండి కామ్రేడ్ మావో విముక్తి చేసి సమ సమాజాన్ని స్థాపించాడని అన్నారు అలానే ఈ దేశంలో మార్క్సిజం లెనిజం మావో ఆలోచన విధానంలో భారత దేశంలో నూతన ప్రజాతంత్ర విప్లవాన్ని పరిపూర్ణం చేయాలని పిలుపునిచ్చారు దేశంలో మోడీ ప్రభుత్వం ఇండియాని భారతిగా పేరు మార్చిన అంత మాత్రాన మార్పు రాదని వ్యవస్థ మారాలని దోపిడీ పీడన అణచివేత లేని నూతన వ్యవస్థ రావాలని అప్పుడే నవభారత నిర్మాణం జరుగుతుందని అన్నారు దేశంలో రోజురోజుకు మతోన్మాద రాజకీయాలు బిజెపి ప్రభుత్వం పెంచి పోషిస్తుందని అన్నారు కులాల మతాల మధ్య చిచ్చులు రేపుతూ ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని ఈ మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలు ప్రజాపందా వెలుగులో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద బయ్యారం సంయుక్త మండల కమిటీ నాయకులు కామ్రేడ్ జక్కుల యాకయ్య ,పూజారి లచ్చయ్య బయ్యారం టౌన్ కమిటీ నాయకులు ముత్యాల భద్రయ్య,బత్తుల ధనంజయ,చిన్నం రమేష్ ,జల్లి వెంకన్న,గండుగుట్టయ్య ,వాసంశెట్టి అప్పయ్య,నారాయణరెడ్డి, ప్రభాకర్ రెడ్డి,జానీ ,రమేష్,దుర్గయ్య,సంపత్ తదితరులు పాల్గొన్నారు

# తోటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



- మానవత్వం చాటిన పదో తరగతి పూర్వ విద్యార్థులు

చౌటుప్పల్. శుభ తెలంగాణ .తమతో పాటు చదువుకున్న తోటి స్నేహితుడు మృతి చెందడంతో, స్నేహితుల కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామానికి చెందిన దోర్నాల రవితేజ ఇటీవల మృతి చెందాడు. చిన్న కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2010-2011ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ తోటి మిత్రుడు రవితేజ అకాల మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. రవితేజ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అతని కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. స్నేహితులందరూ కలిసి రవితేజ కుటుంబ సభ్యులకు శనివారం రూ.30వేల ఆర్థిక సాయం అందజేశారు.

## మంత్రి సిహెచ్ మల్లారెడ్డి కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కె పి వివేకానంద్....



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** మంత్రివర్యులు సిహెచ్ మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీ, అగ్రి కల్చర్ కాలేజ్ ప్రాంగణంలో వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన త్రైలోక్య మోహన చండీ హెూమం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,మల్లారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కె పి వివేకానంద్.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కక్షిదారులు రాజీ కుదుర్చుకొని స్నేహపూర్వక వాతావరణంలో జీవించాలి



- నేషనల్ లోక్ అదాలత్ లో1254 కేసులు పరిష్కారం..
- జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహతి వైష్ణవి

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకొని స్నేహ స్నేహపూర్వక వాతావరణం లో జీవనం సాగించాలని, వివాదాలు పెంచుకొని సమయము, ధనము వృధా చేసుకోరాదని తెలుపుతూ శనివారం లోక్ అదాలత్ ద్వారా రాజీ ఆమోదయోగ్యమైన కేసులను 1254 పరిష్కరించినట్లు చౌటుప్పల్ కోర్టు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహతి వైష్ణవి తెలిపారు.కేసుల పేరుతో సంవత్సరాల తరబడి కోర్టు చుట్టూ తిరిగే కక్షిదారుల పాలిట నేషనల్ లోక్ అదాలత్ ఒక వరం లాంటిదని, ఇరు వర్గాలకు రాజీ కుదిర్చి శాశ్వత పరిష్కారాన్ని లోక్ అదాలత్ చూపెడుతున్నదని రాజీమార్గమే రాజమార్గమని అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో శనివారం నేషనల్ లోక్ అదాలత్ ఏర్పాటు చేశారు.ఈ లోక్ అదాలత్ లో 1254 కేసులను కక్షిదారులు రాజీమార్గం ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి నరసింహారెడ్డి మాట్లాడుతూ కక్షిదారులు పంతానికి పోకుండా రాజీ చేసుకోవడం ద్వారా సమయం వృధా కాదని, కక్షిదారులు, న్యాయవాదులు సహకరిస్తేనే సామాన్య ప్రజలకు త్వరితగతిన న్యాయం జరుగుతుందని అన్నారు. ఇరువర్గాలకు రాజీ కుదుర్చి పరిష్కారాన్ని చూపెడుతున్న లోక్ అదాలత్ సామాన్య ప్రజలకు ఒక వరంలా ఉందని అన్నారు. బార్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో కక్షిదారులు, రాజమార్గం కుదుర్చుకోవడం సంతోషదాయకమన్నారు. లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గం కుదుర్చుకున్న కక్షిదారులను బార్ అసోసియేషన్ సభ్యుల తరఫున ఆయన అభినందించారు.1254 కేసులను పరిశీలించి ఇరువర్గాల సమ్మతితో న్యాయవాదులు అక్కడికక్కడే పరిష్కార మార్గాలను చూపించారన్నారు. సంవత్సరాల తరబడి పరిష్కారం పొందని ఎన్నో కేసులు ఈ లోక్ అదాలత్ లో రాజీమార్గం ద్వారా పరిష్కారం అవ్వటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి పాల పరమేష్, ఉపాధ్యక్షుడు తాడూరి పరమేష్ , జాయింట్ సెక్రెటరీ జెల్లా రమేష్,న్యాయవాదులు చలపతి ,ఏ శ్రీనివాస్, స్వాతి, వేణు, జంగయ్య, గంగాదేవి రవీందర్,ఐతగోని శ్రీకాంత్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి ట్రైనింగ్ క్యాంప్ లో పాల్గొన్న వెలిమినేటి సురేష్



**వలిగొండ శుభ తెలంగాణ :**శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆర్టీసీ కళ్యాణ్ భవన్ లో జరిగిన టిపిసిసి ట్రైనింగ్ క్యాంపు లో పాల్గొన్న తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భువనగిరి నియోజకవర్గం ఇంచార్జ్, వెలిమినేటి సురేష్ ఎన్నికల సమయం దగ్గర పడుతుంది కాబట్టి ప్రతి నియోజకవర్గంలోని మండల అధ్యక్షులను బ్లాక్ స్థాయి అధ్యక్షులను స్థాయి, గ్రామ బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పని చేయాలని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను బూత్ స్థాయిలో ప్రజలకు చేర్చే విధంగా యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఒక సైనికుడు లాగా ఈ మూడు నెలలు పని చేయాలని అదేవిధంగా బూత్ మేనేజ్మెంట్ గురించి ,డోర్ టు డోర్ ప్రచారం గురించి, బూత్ లెవెల్ ఏజెంట్ గురించి, లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్, ఓటర్ మ్యాపింగ్ తదితర అంశాల గురించి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలియజేశారు.

## హెల్ప్ ఫర్ గుడ్ ఓల్డ్ ఏజ్ హెూమ్ ఆధ్వర్యంలో హయత్ నగర్ బస్టాండ్ లో అన్నదాన కార్యక్రమం..

హెల్ప్ ఫర్ గుడ్ ఓల్డ్ ఏజ్ హెూమ్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**హెల్ప్ ఫర్ గుడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం హయత్ నగర్ బస్టాండ్ లో అన్నదాన కార్యక్రమం హెల్ప్ ఫర్ గుడ్ ఓల్డ్ ఏజ్ హెూమ్, స్వచ్ఛంద సంస్థ ప్రారంభించి నేటితో మొదటి సంవత్సరం గడిచిన సందర్భంగా హయత్ నగర్ బస్టాండ్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని సంస్థ ఫౌండర్ చమన్ సాయి, డీఎస్. శ్రీకాంత్, కె. సాయి తెలిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా సంస్థ ఆధ్వర్యంలో ఓల్డ్ ఏజ్ హెూమ్ నిర్వహిస్తున్నము అని అందులో 25 మంది వృధులు, సరూర్నగర్ లో 150 మంది పేద విద్యార్థులకు బుక్స్, స్టేషనరీ, బట్టలు నిరంతరం అందిస్తున్నం అని, ఈ రోజు 450 మందికి భోజన సౌకర్యం ఏర్పాటు చేసాము అని రాబోయే రోజులలో కూడా ఇలాగే సేవ కార్యక్రమం లు చేస్తామని తెలియజేసినారు.

# బిజెపి పార్టీ ఎమ్మెల్యే బరిలో చిట్టెడ్డి నరసింహారెడ్డి

- ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా
- కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన సిఎన్ఆర్
- అధిక సంఖ్యలో బయలుదేరిన భారతీయ జనతా పార్టీ శ్రేణులు



**శుభ తెలంగాణ :**భారతీయ జనతా పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బిజెపి సీనియర్ నాయకులు చిట్టెడ్డి నరసింహారెడ్డి శనివారం రోజున కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు అవకాశం ఇస్తే భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి అదే విధంగా భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. నియోజకవర్గ కార్యకర్తల అభీష్టం మేరకు తాను దరఖాస్తు చేసినానని అందుకోసం కార్యకర్తల కృషి కూడా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# జోడో యాత్రతో కాంగ్రెస్ లో నూతనోత్సాహం బోయపల్లి రాఘవేందర్ రెడ్డి




**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** గతేడాది రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రతో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపిందని మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించి సంవత్సరం అయిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, కార్యకర్తలు మీర్పేట్ చౌరస్తా నుండి మంద మల్లమ్మ చౌరస్తా లో డా వైఎస్సార్ విగ్రహం వరకు చేపట్టిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ తన జోడో యాత్రలో భాగంగా 12 రాష్ట్రాల మీదుగా నాలుగు వేల కిలో మీటర్ల పాద యాత్ర చేసి ప్రజల కష్ట సుఖాలు తెలుసుకొన్నాడని అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రజలు రాహుల్ ను ఆదరించారని అన్నారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, ప్రజలు బీఆర్ఎస్ ను ఓడించాలని నిర్ణయించుకోన్నారని అన్నారు. ఈ పాదయాత్రలో చిగురింత నరసింహారెడ్డి, చల్ల నరసింహ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర.. "రాచకొండ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ" లోగో ఆవిష్కరణ




**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్ర రాచకొండ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ లోగోను శుక్రవారం ఎల్బీనగర్ రింగ్ రోడ్డులో జేఏసీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాచకొండ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ చైర్మన్ వి.ఎన్. రాజు మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో కొంత మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించినా.. స్థానిక ఎమ్మెల్యేలు అయిన వారికి ఆకుల్లో.. కాని వారికి కంచాల్లో అన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక ప్రధాన పత్రికల్లో, శాటిలైట్ చానళ్లలో పని చేసిన జర్నలిస్టులు ఆయా యాజమాన్యాల వేధింపులు భరించలేక సొంత చానల్స్‌ను, డిజిటల్, వెబ్ మీడియాను ఏర్పాటు చేసుకుని జర్నలిజం వృత్తిని నమ్ముకుని ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారిధిగా పని చేస్తున్నారని గుర్తు చేశారు. కానీ రాష్ట్రంలో ఉన్న జర్నలిస్ట్ యూనియన్లు చాలా వరకు స్ట్రీమ్ మీడియా జర్నలిస్టులను మాత్రమే గుర్తిస్తున్నాయన్నారు. అందుకే జర్నలిజాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జర్నలిస్టుల పక్షాన రాచకొండ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ పోరాటం చేస్తుందన్నారు. గత ఐదు నెలలుగా ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేస్తుందని.. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉదృతం చేసేందుకు ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీని రాచకొండ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ లో విలీనం చేయడం జరిగిందన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు పూర్తి చేసుకుని తెలంగాణ రాష్ట్ర రాచకొండ వర్కంగ్ జర్నలిస్టుల జేఏసీ ఆవిర్భావ సభను పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా ప్రభుత్వం రాష్ట్రంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాచకొండ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన నాభి శిల బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం

- యాగంలో పాల్గొన్న మొగిలిపాక గ్రామ మహిళలు

**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో సెప్టెంబరు 10వ తేదీన నూతన నాబీశిల బొడ్రాయి ప్రతిష్టాపన,
 ముత్యాలమ్మ దేవి కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా అదేవిధంగా శనివారం ముత్యాలమ్మ దేవత మూర్తుల విగ్రహాలను ఊరేగింపు చేసి జలాభిషేకం కుంకుమభిషేకం చేసి పేద పండితుల నడుమ యాగశాలలో హెూమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులు గా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి హాజరవుతారని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొంటారని గ్రామ సర్పంచ్ ముద్దసాని శశికళ రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ విషయము గ్రామ ప్రజలు భక్తులు మహిళలు గమనించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా



భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించ గలరని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మొగిలిపాక శ్రీలత రమేష్, పులి బలుపుల రాములు గౌడ్ జక్కుల శంకరయ్య,నరసింహ సత్య రాములు విష్ణు చారి గ్రామపంచాయతీ సిబ్బంది పాల సంఘం చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు. యూత్ అధ్యక్షులు మహిళలు పాల్గొన్నారు

# చైతన్య నగర్ లో F1 DRIVE-IN రెస్టారెంట్ ప్రారంభించిన: కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..



**ఎల్బీనగర్ శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ చైతన్య నగర్ లో %ఖీ1 ఑=×ఎజు-×చీ% నూతన రెస్టారెంట్ ను స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రెస్టారెంట్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నాణ్యత, రుచికరమైన ఆహారం అందించే విధంగా చూడాలని సూచనలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యజమానులు రాజు వర్ధన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, సురేష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి, శివకుమార్, సంజీవరెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేఫ్ ఎర్త్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న: కార్పొరేటర్ ముద్దు లచ్చి రెడ్డి




**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**సేఫ్ ఎర్త్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు బి.యన్.రెడ్డి డివిజన్ పరిధిలోని సచివాలయం నగర్ సేఫ్ ఎర్త్ కార్యాలయంలో మొక్కల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై తులసి, జామ, బొప్పాయి, అల్లనేరేడు, నందివర్ధనం మొక్కలతోపాటు ఇతర మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం స్థానికంగా బ్లూ వాటర్ ట్యాంక్ పరిధిలో ఇష్టానుసారంగా చెత్త వేయడం, మూత్ర విసర్జన, ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న విషయం స్థానికులు కార్పొరేటర్ కు తెలిపిన వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు శుభ్రం చేయించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సేఫ్ ఎర్త్ అధ్యక్షులు మోతె రవికాంత్, వి.హెచ్.పి ప్రాంత సహ ప్రచార ప్రముఖ్ పీసపాటి శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్, డివిజన్ ఎస్సీ మోర్చ సెక్రటరీ దుర్గాప్రసాద్, వనస్థలిపురం వి.హెచ్.పి అధ్యక్షులు గణేష్, సభ్యులు శశిహరి, సులోచన, సంతన్ కుమార్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన పంజాల రామాంజనేయులు గౌడ్

**వలిగొండ శుభ తెలంగాణ :**
వలిగొండ మండలం లోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన పెద్దబోయిన బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచర్జ్ పంజాల రామాంజనేయుల గౌడ్ సహకారంతో 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబాలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బడుగుల సత్యనారాయణ ఎంపీటీసీ గూడూరు వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దబోయిన శ్రీను, వెంకటేష్, కళ్యాణ్, సత్యనారాయణ, యాదగిరి,



శంకరయ్య, రాజు, దానయ్య, భోవని,నర్సింహ, లింగయ్య, చంద్రయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థిగా గణేష్ నాయక్ దరఖాస్తు



**డోర్నకల్ శుభ తెలంగాణ :**డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీ నుండే సాధ్యం అవుతుందని అన్నారు బిజెపి డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోసం దరఖాస్తు చేసుకున్న గణేష్ నాయక్ నిత్యం ప్రజల్లో ఉంటూ.. బిజెపి పార్టీ అభివృద్ధి కొరకు.. అహర్నిశలు పనిచేస్తున్న డోర్నకల్ ముద్దుబిడ్డ. నియోజకవర్గ ఆశావాహ అభ్యర్థి, గిరిజన మోర్చా బిజెపి మండల అధ్యక్షులు గణేష్ నాయక్ మాట్లాడుతూ స్థానికుడు, డోర్నకల్ నియోజకవర్గ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ... పరిష్కార మార్గం వైపు వెళుతున్న యువ నాయకుడు.తెలంగాణలో కుటుంబ పాలన పోవాలంటే డబల్ ఇంజన్ సర్కార్ రావాలని తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అన్నారు
తనబిమాటలబితూటాలతో.. ఇతర పార్టీ నాయకుల గుండెల్లో.. ప్రశంశలు అందుకుంటున్నా నాయకుడు. రాబోయే తరానికి.. రాబోయే రోజుల్లో.. డోర్నకల్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ.. బిజెపి పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న నాయకుడు.గణష్ నాయక్
 నేను స్థానిక అభ్యర్థిని బిజెపి పార్టీ నాయకులను కలుపుకొని రాబోయే ఎన్నికలలో ప్రతి మండలం గ్రామాలు తిరిగి పార్టీని బలోపేతం చేసి డోర్నకల్ గడ్డపై బిజెపి జండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు

# అషు సిల్క్స్ ఎంపోరియం గ్రాండ్‌ను ప్రారంభించిన టాలీవుడ్ నటి దక్షా నాగర్కర్



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**కొత్తపేట నడిబొడ్డున కొలువైన అషు సిల్క్స్ ఎంపోరియం భారతీయ వస్త్ర వైభవంతో పాటు అధునాతన ఫ్యాషన్ల వారసత్వాన్ని ప్రదర్శించడానికి నూతన ప్రమాణాలను నెలకొల్పింది. ఈ స్టోర్ ప్రారంభించడానికి ముఖ్య అతిథి లుగా దక్షా నగార్కర్, రెడ్ ఎఫ్ఎం క్రిష్ విచ్చేసి ప్రారంభించడం జరిగింది.అషు సిల్క్స్ ఎంపోరియం ప్రొప్రైటర్ ఉమా దేవి మాట్లాడుతూ,సౌందర్యం అభినయంతో ఆకట్టుకుంటూ సరికొత్త సినిమాలతో దూసుకుపోతున్న దక్షా నాగర్కర్ తమ నూతన స్టోర్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. అషు సిల్క్స్ బ్రాండ్ స్వచ్ఛమైన పట్టు చీరలు, కంచి పట్టు చీరలు, పెళ్లి చీరలు, లైట్ వెయిట్ పట్టు చీరలు తదితర వెరైటీలకు ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు.ఈ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమానికి ఫ్యాషన్ ప్రియులు, పలువురు స్థానిక ప్రముఖులు, విభిన్న వేదికల వస్త్ర ప్రేమికులు హాజరయ్యారు. విలాసవంతమైన షాపింగ్ అనుభవాన్ని, విభిన్న కలెక్షన్స్‌ను అన్వేషించే వారికి, ఆస్వాదించేవారికి అషు సిల్క్స్ ఎంపోరియం ఏకైక వేదికగా ఆహ్వానం పలుకుతుంది.

# నూతన నాభి శిలా బొడ్రాయి మహోత్సవానికి హాజరుకానున్న కాంగ్రెస్ నేతలు

మండల కోర్ కమిటీ సభ్యులు మామిడి సత్తిరెడ్డి



**వలిగొండ శుభ తెలంగాణ :**వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో సెప్టెంబరు 10వ తారీకున నూతన నాబీశిల బొడ్రాయి ప్రతిష్ట. ముత్యాలమ్మ దేవి కళ్యాణ మహోత్సవ వేడుకల బోనాలు. అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ముఖ్యఅతిథిలు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్
 పచ్చిమట్ల శివరాజ్ గౌడ్.
 కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తిరెడ్డి వలిగొండ మండల విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ విషయము గ్రామ ప్రజలు భక్తులు మహిళలు గమనించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించగలరని.
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీ సభ్యులు మామిడి సత్తిరెడ్డి అన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com